క్లుప్తంగా

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని వర్జన్‌తండాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోజీరాం గురువారం ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో పేదవాడు సొంత ఇళ్లు కలగానే మిగిలిపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్లు మంజూరు చేసి గూడు కల్పిస్తున్నదని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీపీసీసీ ప్రధాన కార్యదర్శికి సన్మానం



నిజామాబాద్ సిటీ: టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా నియామకమైన చిన్నబ్బు రాంభూపాల్‌ను కాంగ్రెస్ నాయకులు కలిశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఎస్టీసెల్ నగర అధ్యక్షుడు సుభాష్ జాదవ్ రాంభూపాల్‌ను శాలువా కప్పి సత్కరించారు. టీపీసీసీలో ఇందూరుకు ప్రాతినిధ్యం లభించినందుకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్మిక నాయకుడు డీవీ కృష్ణకు ఘన నివాళులు



నిజామాబాద్ సిటీ: కార్మిక ఉద్యమాల నాయకుడు ప్రజాపంథా రాష్ట్ర మాజీ కార్యదర్శి డీవీ కృష్ణ వర్ధంతిని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ అర్బన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం నిర్వహించిన వర్ధంతి సభలో డీవీ కృష్ణ విగ్రహానికి ఘన నివాళులర్పించారు. అనంతరం జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ.. డీవీకే 50 యేళ్ల విప్లవోద్యమాలను నిర్మించారని, జిల్లాలో బీడీ కార్మికుల హక్కుల కోసం పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం నరేందర్, ఎం వెంకన్న, డి రాజేశ్వర్, ఎం సుధాకర్, కె గంగాధర్, బి మల్లేశ్, సీహెచ్ సాయన్న, డి కిషన్, బి మురళి, పి సాయన్న, వి గోదావరి, కె సంధ్యారాణి, కె గణేశ్, సాయిబాబా, కిరణ్, రవి, గంగారాం, చరణ్, రమేశ్, శకుంతల, నర్సక్క, అమూల్య, మంజుల, గంగాధర్, మల్లవ్వ మహిపాల్, సృజన్, శాంతి కుమార్, మహేశ్ పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకాంత్

నిజామాబాద్‌అర్బన్: జిల్లాలో ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని పీడీఎస్ యూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీకాంత్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ మెమోరియల్ లైబ్రరీలో పీడీఎస్‌యూ జిల్లా కమిటీ సమావేశం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆర్ గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, ప్రిన్స్, దేవిక, నిఖిల్, సాయినాథ్, హుస్సేన్, శ్రీకాంత్ తదితదిరులు పాల్గొన్నారు.

నియామకం



నియామకపత్రం అందుకుంటున్న లక్ష్మీనర్సు

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్ గ్రామానికి చెందిన మాసం లక్ష్మీనర్సు అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షురాలిగా నియామకం అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు రవీంద్రనాథ్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు శ్రీదేవి యాదవ్ చేతుల మీదుగా ఆమె నియామకపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బల్దియాలో అధికారుల కొరత

- కార్పొరేషన్‌లో ముఖ్యమైన పోస్టులు ఖాళీ
- శానిటేషన్ అస్తవ్యస్తం
- కుంటుపడుతున్న పాలన



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారుల కొరత తీవ్రంగా వేధిస్తోంది. ముఖ్యమైన అధికారులు లేకపోవడంతో పాలనలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ముఖ్యమైన పోస్టులు ఖాళీగా ఉండటంతో మున్సిపల్ కమిషనర్‌పైనే పనిభారం పెరుగుతోంది. ముఖ్యమైన రెవెన్యూ, శానిటేషన్ విభాగాలకు హెడ్‌లు లేకపోవడంతో ఆయా విభాగాల పనులు సవ్యంగాసాగడం లేదు.

ఇదీ పరిస్థితి..

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తెలంగాణలోనే మూడో పెద్ద కార్పొరేషన్. కార్పొరేషన్‌లో ప్రధాన పోస్టులన్నీ ఖాళీగా ఉన్నాయి. మున్సిపల్ కమిషనర్ మినహా మిగతా పెద్ద పోస్టులు భర్తీ కావడం లేదు. అడిషనల్ కమిషనర్, మున్సిపల్ వైద్యాధికారి (ఎంహెచ్‌వో) వంటి ప్రధాన పోస్టులు భర్తీకావడం లేదు. ఇదివరకు డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహించిన రాజేంద్రకుమార్ పదవీ విరమణ పొందారు. అడిషనల్ కలెక్టర్‌గా పనిచేసిన ఎస్ శంకర్ జీహెచ్ఎంసీకి బదిలీచేయించుకుని వెళ్లిపోయారు. ఎంహెచ్‌వో పోస్టు మాత్రం రెండేళ్లుగా ఖాళీగానే ఉంది.

బోధన్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా వి ధులు నిర్వహిస్తున్న జయకుమార్ పదోన్నతిపై అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్‌గా వచ్చారు. ఆయనకు ఇన్‌చార్జి ఎంహెచ్‌వోగా బాధ్యతలు అప్పజెప్పారు.

కుప్పలు తెప్పలుగా ఫైళ్లు..

అధికారుల కొరతతో బల్దియాలో పనులు ముందుకు కదలడం లేదు. రెవెన్యూ శాఖలో ఫైళ్లు కుప్పలుకుప్పలుగా పడి ఉంటున్నాయి. చిన్న పనుల కోసం సైతం ఆరు నెలలుగా తిరుగుతున్నవారు ఎక్కువగా ఉన్నారు. రెవెన్యూ శాఖలో ఇద్దరు ఆర్‌వోలు ఉండేవారు. ప్రస్తుతం ఇద్దరు పదోన్నతిపై బదిలీపై వెళ్లనున్నారు.

నత్తనడకన పారిశుధ్య పనులు..

పారిశుధ్య విభాగంలో రెండేళ్ల నుంచి ఉన్నతాధికారి లేకపోవడంతో వ్యవస్థ మొత్తం గాడితప్పింది. శానిటరీ జవాన్లపై అజమాయిషీ లేదు. ప్రతీరోజు 100 మంది కార్మికులు గైర్హాజరవుతున్నారు. చెత్త తొలగింపు సరిగ్గా జరగడం లేదు. ప్రధాన రోడ్డులో మాత్రమే శానిటేషన్ చేసి ఫొటోలు తీసి కమిషనర్‌కు పంపి మమ అనిపిస్తున్నారు. శానిటేషన్ సూపర్‌వైజర్ ఉన్నా ఆయనను ఎవరూ పట్టించుకోవడం లేదు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లదే హవా. వారు చెప్పిందే వేదం అన్నట్లుగా మారింది.

అన్నీ కమిషనరే..

నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో చిన్న చితకా మొదలు ఇతర పనులన్నీ కమిషనర్ దిలీప్ కుమార్ చేస్తున్నారు. ప్రతీరోజు ఉదయం 6 గంటలకే డివిజన్లలో రెండు గంటలు ఆకస్మిక తనిఖీలు చేసి పారిశుధ్య పనులు పర్యవేక్షిస్తున్నారు. రెవెన్యూ, శానిటేషన్ పనులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక, రాజీవ్ వికాసం వంటి అన్ని పనులు స్వయంగా కమిషనరే చూస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం



బల్దియాలోని ఖాళీలపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అడిషనల్ కమిషనర్‌తో పాటు ఎంహెచ్‌వో పోస్టు చాలా ముఖ్యమైనవి. నగరవాసులకు ఎలాంటి సమస్యలున్నా వెంటనే నా దృష్టికి తీసుకురావాలి. ఉద్యోగులు ప్రతి ఒక్కరు జవాబుదారీగా ఉండాల్సిందే. ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవు.

– దిలీప్ కుమార్, కమిషనర్

కేసీఆర్ కుటుంబం జైలుకెళ్లడం ఖాయం

- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి



సొసైటీ గోదాం ను ప్రారంభిస్తున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: అధికార దుర్వినియోగంతో రాష్ట్రాన్ని దోచుకున్న మాజీ సీఎం కేసీఆర్ కుటుంబం అవినీతి కేసుల్లో జైలుకెళ్లడం ఖాయమని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. గురువారం డిచ్‌పల్లి మండలం నక్కలగుట్ట తండా, దూస్‌గాం గ్రామాల్లో సుమారు రూ.2కోట్ల వ్యయంతో పలు అభివృద్ధి పనులను ప్రారంభించి శంకుస్థాపనలు చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో వందేళ్ల క్రితం కట్టిన శ్రీశైలం, నాగార్జునసాగర్, పోచంపాడ్ ప్రాజెక్టులు ఇప్పటికీ అలాగే ఉంటే కేసీఆర్ కట్టిన కాళేశ్వరం మూడేళ్లకే కుంగిపోయిందని విమర్శించారు. పేదల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. వచ్చే మూడున్నరేళ్లలో రాష్ట్రంలో ఇళ్లు లేని నిరుపేదలు ఉండకూడదనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లనుమంజూరు చేస్తోందని అన్నారు. కోటి మంది మహిళలను స్వయం ఉపాధి ద్వారా కోటీశ్వరులను చేయడానికి కృషి చేస్తోందన్నారు.

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. బీఆర్ఎస్, బీజేపీ దొందూ దొందేనని విమర్శించారు. అనంతరం మిట్టాపల్లి, లింగసముద్రం గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు. అంతకుముందు మండలంలోని యానంపల్లికి చెందిన పలువురు యువకులు బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ సతీశ్ రెడ్డి, ఎంపీడీవో బుక్య లింగం నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అమృతాపూర్ గంగాధర్, మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలసాని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్ రాంచందర్ గౌడ్, డీసీసీ డెలిగేట్స్ వాసుబాబు, శ్యాంసన్, ధర్మాగౌడ్, తండా, గ్రామపెద్దలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా లోలెవల్ వంతెన

- నర్సింగ్‌పల్లి లోలెవల్ వంతెనతో పొంచి ఉన్న ప్రమాదం
- ఇరుగ్గా ఉండటంతో వాహనదారులకు తిప్పలు



నర్సింగ్‌పల్లి వద్ద ఉన్న లోలెవల్ వంతెన



సెక్యూరిటీ వాల్ లేకుండా ఉన్న వంతెన

సిరికొండ: లోలెవల్ వంతెనతో వాహనదారులకు ప్రమాదం పొంచి ఉంది. నర్సింగ్‌పల్లి వాగుపై ఉన్న వంతెన ఇరుగ్గా ఉండటంతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. వంతెనపై ఎదురెదురుగా వాహనాలు వచ్చినప్పుడు ఆదమరిస్తే పక్కన ఉన్న వాగులో పడిపోయే అవకాశం నెలకొంది. భీంగల్ నుంచి కామారెడ్డి వైపు, చిన్నవాల్గోట్, సిరికొండ మీదుగా జిల్లా కేంద్రానికి వెళ్లే మార్గంలో ఈ లోలెవల్ వంతెన ఉంది. ఈ మార్గంలో రోజు వందలాది వాహనాలు నిత్యం నడుస్తుంటాయి. నలభై ఏళ్ల క్రితం ఆనాటి అవసరాలకు అనుగుణంగా అప్పటి రద్దీ మేరకు వాగుపై లోలెవల్ వంతెనను నిర్మించారు. క్రమేణా వాహనాల రద్దీ పెరిగిపోవడంతో వంతెనపై ప్రయాణం గగనంగా మారుతోంది. జగిత్యాల జిల్లా కోరుట్ల, మెట్‌పల్లి, నిజామాబాద్ జిల్లాలోని కమ్మర్‌పల్లి, మోర్తాడ్, భీంగల్, వేల్పూర్ మండలాలకు హైదరాబాద్ వెళ్లేందుకు కామారెడ్డి వద్ద ఉన్న ఎన్‌హెచ్ 44 చాలా దగ్గరవుతుంది. దూరభారం తగ్గుతుండటం వల్ల ఈ రహదారి వాహనాల రాకపోకలతో చాలా రద్దీగా మారింది. లోలెవల్‌కు తోడు వంతెన ఇరుగ్గా ఉండటంతో వాహనదారులకు ప్రయాణం ఇబ్బందిగా మారింది. మండలవాసులు ఈ వంతెన మీదుగా భీంగల్, ఆర్మూర్ వైపు నిత్యం వెళ్తుంటారు. వంతెనకు ఇరు వైపులా భద్రత కోసం ఏర్పాటు చేసిన రాతి దిమ్మెలు ధ్వంసమయ్యాయి. రాళ్లు విరిగిపోవడంతో ప్రమాదం అంచున ప్రయాణం చేయాల్సిన దుస్థితి నెలకొంది. లోలెవల్ వంతెన స్థానంలో భారీ వంతెన నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

కొత్త వంతెన నిర్మించాలి



నర్సింగ్‌పల్లి వద్ద వాగుపై ఉన్న లోలెవల్ వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెన మీదుగా వెళ్తుండగా కొద్దిగా ఆదమర్చినా పక్కన ఉన్న వాగులో పడిపోయే ప్రమాదం నెలకొంది. వంతెన ఇరుగ్గా ఉండటంతో ఇబ్బందిగా మారింది. పాత వంతెన స్థానంలో కొత్త వంతెనను నిర్మించాలి.

– రవీందర్‌గౌడ్, గడ్కోల్

గిరిజనులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

- ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

నిజామాబాద్ రూరల్: గిరిజనులకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలబడుతుందని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని కంఠేశ్వర్ బైపాస్‌లో ఉన్న రూరల్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ఆలిండియా బంజారా సేవా సంఘం సభ్యులు జిల్లా ఆదివాసి గిరిజన అధ్యక్షుడు యాదగిరి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే సభ్యులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు చంద్రనాయక్, కేతావత్ ప్రకాశ్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో ప్రత్యేక పారిశుధ్య పనులు



నిజామాబాద్ సిటీ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా జిల్లా కేంద్ర పర్యటన సందర్భంగా నగరంలో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. అమిత్ షా ఈనెల 29న నగరానికి రానున్న విషయం తెలిసిందే. కంఠేశ్వర్ బైపాస్ వద్ద దివంగత డి శ్రీనివాస్ విగ్రహ ప్రతిష్ఠ జరగనుంది. దీంతో సర్కిల్–1, సర్కిల్–4ఏ కు చెందిన పారిశుధ్య సిబ్బంది ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నారు. కంఠేశ్వర్ బైపాస్ నుంచి కొత్త కలెక్టరేట్ వరకు, చంద్రశేఖర్ కాలనీ, గౌతంనగర్, పాలిటెక్నిక్ మైదానం మొత్తం శుభ్రం చేశారు. పిచ్చిమొక్కలు తొలగించారు. వినాయక్‌నగర్‌లోని పసుపుబోర్డు నూతన కార్యాలయ పరిసరాలు కూడా శుభ్రం చేయించారు. ఏఎంసీ జయకుమార్, సూపర్‌వైజర్ సాజిద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సునీల్, శ్రీకాంత్, షాదుల్లాలు పనులను పరిశీలించారు.

మంత్రిని కలిసిన కొలి మహాసభ సభ్యులు

ఇందల్వాయి: పశు సంవర్ధక శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వాకటి శ్రీహరిని అఖిల భారత కొలి మహాసభ సభ్యులు గురువారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. కొలి మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్, మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, కొరట్‌పల్లి గంగాధర్, అనిల్, దేవేశ్, రోహిత్‌గౌడ్, మద్ది గంగాధర్ తదితరులు ఉన్నారు.

నేడు హైదరాబాద్‌లో ధర్నా

సిరికొండ: ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తున్న పాలకుల విధానాలకు వ్యతిరేకంగా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 27న హైదరాబాద్‌లో ధర్నా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యుడు, డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య గురువారం తెలిపారు. ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత

నందిపేట్: మండలంలోని ఉమ్మెడ, సీహెచ్ కొండూర్ గ్రామానికి చెందిన బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



బోర్గాం(పి)లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థికి ప్రశంసాపత్రం అందజేస్తున్న ఎస్సై, ఏఎస్సై



జక్రాన్‌పల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సాక్షి నెట్‌వర్క్: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని పలువురు అధికారులు, ఎస్సైలు సూచించారు. ప్రపంచ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ అర్బన్, రూరల్ నియోజకవర్గాల్లో పోలీస్, విద్య, వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన ర్యాలీ, 2కె రన్ నిర్వహించారు. పలు చోట్ల మానవహారంగా ఏర్పడి అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం విద్యార్థులు, గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. మత్తుపదార్థాల నిర్మూలనపై విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రం అందజేశారు.



ధర్పల్లిలో ర్యాలీ పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకులు, పోలీసులు



సిరికొండలో ర్యాలీలో పాల్గొన్న ఎస్సై రామ్



ర్యాలీ నిర్వహిస్తున్న శంకర్‌భవన్ పాఠశాల విద్యార్థులు

బీజేపీలో పలువురి చేరిక



మాజీ ఎంపీపీకి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కిషన్‌రెడ్డి

జక్రాన్‌పల్లి: జక్రాన్‌పల్లి మాజీ ఎంపీపీ కంతి అనంత్‌రెడ్డి గురువారం బీజేపీలో చేరారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ అరవింద్ సమక్షంలో బీజేపీలో చేరారు. కిషన్‌రెడ్డి ఆయనకు కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ అంజి రెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులచారి, జక్రాన్‌పల్లి పార్టీ మండల అధ్యక్షుడు కన్నెపల్లి ప్రసాద్, శ్రీనివాస్‌గౌడ్, వంశీగౌడ్, కుంట శ్రీనివాస్, బొజ్జ సంజీవ్, విక్రమ్ పటేల్, మునిపల్లి నాయకులు క్యాతం రాజారెడ్డి, పోగుల భాస్కర్, క్యాతం రాజేశ్వర్, కృష్ణ, క్యాతం శ్రీధర్, సీహెచ్ గంగారెడ్డి, నవీన్, సంతోష్, కొలిప్యాక సాయిరెడ్డి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	98,400	వెండి(కిలో)	1,10,500
22 క్యారెట్స్	90,835	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	క్యాప్సికం	50	90
బెండకాయ	30	50	గాజరుగడ్డ	30	60
బీరకాయ	30	50	పచ్చిమిర్చి	50	80
దొండకాయ	20	40	దోసకాయ	20	40
బీర్నిసుకాయ	70	100	ఆలుగడ్డ	30	50
కాకరకాయ	30	50	గోబిగడ్డ	15	30
వంకాయ	30	60	గోబిపువ్వు	20	40
పాలకూర	80	120	బీట్‌రూట్	30	60
మెంతికూర	60	100	కరివేపాకు	40	60
కొత్తిమీర	30	50	చామగడ్డ	30	50
పుదీనా	60	90	దిక్కుడుకాయ	40	70

–సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1 కన్నప్ప-10.40,3.40,7.10, 10.35
స్క్రీన్-2 కుబేర(తెలుగు)-10.30, 1.55
మార్గన్(తెలుగు)-5.25, 10.50
స్క్రీన్-3 కన్నప్ప(తెలుగు)-12.25
కుబేర(తెలుగు)-3.50, 7.15, 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 కన్నప్ప(తెలుగు)-11.20, 3.00, 6.40, 10.20
స్క్రీన్-2 కుబేర(తెలుగు-11.40, 3.20, 7.00, 10.40
స్క్రీన్-3 ఎఫ్ వన్ (తెలుగు)-10.05,1.20
మార్గన్(తెలుగు)-4.35
ఎఫ్ వన్ (ఇంగ్లిష్)-7.25, 10.40
స్క్రీన్-4 సితారే జమీన్ పర్ (హిందీ)-10.10, 4.30, 10.50
మా (హిందీ)-1.35, 7.55
విజయ్ కుబేర దేవి కన్నప్ప
నటరాజ్ మా (హిందీ) లలితామహల్ మార్గన్

మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా శ్యాంబాబు నియామకం



నిజామాబాద్ లీగల్: నిజామాబాద్ మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్‌గా న్యాయవాది ముత్యాల శ్యాంబాబును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు న్యాయశాఖ కార్యదర్శి ఆర్ తిరుపతి ఉత్తర్వులు విడుదల చేశారు. శ్యాంబాబు స్టాండింగ్ కౌన్సిల్‌గా నియమితులవడంపై నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు మామిళ్ల సాయిరెడ్డి, మాణిక్ రాజ్, ప్రభుత్వ న్యాయవాది అమిడాల సుదర్శన్‌తోపాటు సీనియర్ న్యాయవాదులు నరసింహారెడ్డి, సురేశ్, మధ్యపల్లి శంకర్, నరేశ్, గంగాప్రసాద్, ఆశనారాయణ, అన్వేష్, శ్రీమన్ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శ్యాంబాబును సన్మానించారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



నిజామాబాద్ రూరల్: ముబారక్‌నగర్ పరిధిలోని వీవీ నగర్‌లో ఉన్న సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గాన్ని సభ్యులు గురువారం ఎన్నుకున్నారు. ఆలయ అధ్యక్షుడిగా రచ్చ సుదర్శన్, ఉపాధ్యక్ష, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులను జెడ్పీ మాజీ చైర్మన్ అభినందించారు.

సాయిబాబా ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

నిజామాబాద్ రూరల్: ముబారక్‌నగర్ ప్రాంతంలో ఉన్న సాయిబాబా ఆలయంలో రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేను సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రచ్చ సుదర్శన్, నాయకులు బాగిర్తి బాగారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.